
# ఘనంగా శివయోగి శివాచార్య మహాస్వామి జన్మదిన వేడుకలు.





**సంగారెడ్డి, మార్చ్ 22,మన మహతి న్యూస్ :** మండలంలోని తంగేడుపల్లి గ్రామం జంగమయ్య గుట్టలోని బిల్వ లింగేశ్వర స్వామి ఆశ్రమం లో శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారి 31వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ వేడుకలకు నాలుగు రాష్ట్రాల నుండి పీఠాధితులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారికి ఆశీస్సులు అందించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ జిల్లా సమాజం అధ్యక్షులు పల్లి నరసింహులు, గౌరవ అధ్యక్షుడు అన్మిశెట్టి జయప్రకాశ్, సమాజం సభ్యులు చంద్రశేఖర్, కోశాధికారి సంతోష్ పాటిల్, మల్లికార్జున్, గందిగ రాజు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ప్రాంతీయ భక్తులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# కిన్నెరసాని గురుకుల పాఠశాల సందర్శించిన గురుకుల సెక్రటరీ సీతమహాలక్ష్మి ఐఏఎస్



**మన మహతి న్యూస్ పాల్వంచ**

ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన అభివృద్ధి పనుల పర్యవేక్షణకు విచ్చేసిన గిరిజన సంక్షేమ శాఖ గురుకుల సెక్రటరీ సీతమహాలక్ష్మి ఐఏఎస్ ఆదివారం కిన్నెరసాని గురుకుల పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమెకు ప్రిన్సిపల్ శ్యాంకుమార్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, ఆర్‌సీఓ అరుణ కుమారి ఘన స్వాగతం పలికారు.

పాఠశాలల నిర్మాణం, మరమ్మత్తు పనులను వేగవంతం చేసి జూన్ 10లోపు పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఈఈ మధుకర్, డీఈ రాజు, ఏఈలకు ఆదేశించారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ముందస్తుగా మరమ్మత్తుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే భద్రాచలం, సూదిమాళ్ల, కిన్నెరసాని, కృష్ణసాగర్ ప్రాంతాల్లో పాత భవనాలను గుర్తించి కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు.

అద్దె భవనాల్లో నడుస్తున్న మణుగూరు, పాలొంచ, దమ్మపేట గిరిజన వసతి డిగ్రీ కళాశాలలకు స్థిర భవనాల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ సహాయ కార్యదర్శి,ఏ ఈ లు, ఆర్సిఓ అరుణ కుమారి పాఠశాలల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్, దేవదాస్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చరీలో జాతీయస్థాయికి ఎంపికైన రావుల రిషికి ఘన సన్మానం

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్‌కు చెందిన విద్యార్థి రావుల రిషి ఆర్చరీలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఏడో తరగతి చదువుతున్న రిషి చిన్న వయసులోనే ఆర్చరీపై ఆసక్తి పెంచుకొని నిరంతరం సాధన చేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభను ప్రదర్శిస్తున్నాడు. హైదరాబాద్‌లోని ఏకలవ్య ఆర్చరీ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-13 విభాగంలో తెలంగాణ రాష్ట్రంలో 9వ స్థానం సాధించిన రిషి, ఈ నెల 26న గుంటూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజీ యూనివర్సిటీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా 55వ డివిజన్ కార్పొరేటర్ సింగర హరిహరన్, మాజీ కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి రిషిని ఘనంగా సన్మానించి అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్న రిషి తల్లిదండ్రులను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వై. ఇందిర, రిషి తల్లిదండ్రులు రావుల కుమార్, దివ్య, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చ్ 22 :**సత్యనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (=వస్త్రస-1389/2014) 2026-28 సంవత్సర కాలానికి గాను నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ ఎన్నికల ప్రక్రియను రిటైర్డ్ ఉపాధ్యాయులు జి. మధుసూదన్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించి పర్యవేక్షించారు.నూతన కార్యవర్గం వివరాలుకాలనీ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా గుండ రంగారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బి. రెడ్యా నాయక్, ప్రధాన కార్యదర్శిగా కాకర్ల నాగరాజు, కోశాధికారిగా ఎం.డి. గౌస్ మియా బాధ్యతలు స్వీకరించారు.ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, పుండరీకం నవీన రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా అలివేణి, విశ్వనాథ్, రవికాంత్ ఎన్నికయ్యారు.ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా హంస, సాయికుమార్ గౌడ్, కావేరి, కార్యనిర్వాహక సభ్యులుగా చిరంజీవి, ఉపేందర్ రెడ్డి, మానస బాధ్యతలు చేపట్టారు.అలాగే ముఖ్య సలహాదారులుగా ఎల్లయ్య, మధుసూదన్ రెడ్డి, సివిల్ టెక్ మధు, లక్కీ శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ నాయక్ నియమితుల య్యారు.కాలనీ అభివృద్ధికి కృషిబాధ్యతలు స్వీకరించిన అనంతరం అధ్యక్షులు రంగారెడ్డి మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి, కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అందరి సహకారంతో కాలనీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు.

ప్రతిష్టాత్మకుల హాజరుఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంతరెడ్డి, టీడీపీ నాయకులు జంగారెడ్డి, బీజేపీ నాయకులు సురేందర్ రెడ్డి, పీ. శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షులు భిక్షపతి, ఎల్లయ్య, ఎస్.ఎన్.సి కాలనీ మాజీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సివిల్ టెక్ మధు తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో కాలనీ మహిళలు, వాసులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాంపల్లిలో జేసీబీ, ట్రాక్టర్ అసోసియేషన్ కీలక నిర్ణయం: పెరిగిన అద్దె ధరలు

**- నిర్ణీత ధరలకే యంత్రాల సరఫరా.. నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా**

**- మేడ్చల్ జిల్లాలోని పలు మండలాల అసోసియేషన్ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ రాంపల్లి, మార్చి 22:** మేడ్చల్ జిల్లా రాంపల్లి వేదికగా శ్రీ మహాంకాళి జేసీబీ మరియు ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కీలక సమావేశం నిర్వహించారు. పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు, డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకుని జేసీబీలు మరియు ట్రాక్టర్ల అద్దె ధరలను పెంచుతున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు ఏకగ్రీవంగా ప్రకటించారు.ధరల అమలుపై కఠిన నిబంధనలుఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. ఆదివారం రోజు జరిగిన సమావేశంలో నిర్ణయించిన నూతన ధరలకే యజమానులు, డ్రైవర్లు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. ఎవరైనా అసోసియేషన్ నిర్ణయాన్ని ధిక్కరించి, తక్కువ ధరలకో లేదా ఇష్టారాజ్యంగానో యంత్రాలను నడిపితే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు



భారీగా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. యజమానులందరి సంక్షేమం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.తరలివచ్చిన అసోసియేషన్ సభ్యులు

ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అసోసియేషన్ సభ్యులు భారీగా తరలివచ్చారు. ముఖ్యంగా:

- ఘట్కేసర్, కీసర మండలాలు
- అన్నోజిగూడ, నాగారం



- చీర్యాల, నర్రెపల్లి (నలుముల)

మొదలైన ప్రాంతాల నుండి జేసీబీ, ట్రాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు, యజమానులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. అందరూ సమన్వయంతో పనిచేస్తూ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సత్యనారాయణ కాలనీలో ఎన్నికల కలకలం: ఏకపక్ష ప్రమాణ స్వీకారంపై కాలనీవాసుల నిప్పులు!

**- రాజకీయ స్వార్థానికి పరాకాష్ట.. నిరంకుశంగా సంఘం ఎన్నికలంటూ బహిష్కరణ**

**హాజరుకాని కాలనీ పెద్దలు.. కొందరికే పరిమితమైన 'ప్రహసనం'**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చి 22** సత్యనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల చుట్టూ రాజకీయ సెగలు రాజుకున్నాయి. కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, నిరంకుశ ధోరణితో, ఏకపక్షంగా నిర్వహించిన ఎన్నికలను మెజారిటీ కాలనీవాసులు



తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం జరిగిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కాలనీవాసులు మూకుమ్మడిగా బహిష్కరించి తమ నిరసనను చాటారు. ప్రజాస్వామ్యానికి పాతర.. అంతా ఒక వర్గమేనా?ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు మాట్లాడుతూ.. వెల్ఫేర్ అసోసియేషన్ అంటే అందరి ఆమోదంతో సాగాలి కానీ, ఒకరిద్దరు వ్యక్తుల కనుసన్నల్లో రాజకీయ నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. అందరినీ సంప్రదించకుండానే కార్యవర్గాన్ని ప్రకటించడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ఈ ఏకపక్ష నిర్ణయాల వల్లే కాలనీలోని ప్రముఖులు, పెద్దలు మరియు మెజారిటీ ప్రజలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారని, ఇది కేవలం కొద్దిమందికే పరిమితమైన ఒక 'నాటకం' లాంటిదని ఎద్దేవా చేశారు.ప్రజల తీర్పును గౌరవించకపోతే తిరుగుబాటు తప్పదు!ఇప్పటికైనా కాలనీవాసుల మనోభావాలను గుర్తించి, ఇలాంటి నిరంకుశ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. "ప్రజలు హర్షించని నిర్ణయాలు ఎప్పటికీ నిలవవు" అని స్పష్టం చేస్తూ.. కాలనీ అభివృద్ధి పేరిట రాజకీయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ నిరసన పర్వం కాలనీలో చర్చనీయాంశంగా మారింది.

# పలు అంశాలపై గురుకులాల సెక్రటరీకి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ వజ్జా రామకృష్ణ మరియు బృందం

**మన మహతి న్యూస్ పాల్వంచ**

పాల్వంచ మండలం కిన్నెరసాని గురుకుల పాఠశాలను సందర్శన నిమిత్తం వచ్చిన గురుకుల సెక్రెటరీ సీతామహాలక్ష్మి ఐఏఎస్ ను కిన్నెరసాని సర్పంచ్ వజ్జ రామకృష్ణ మరియు పంచాయతీ పాలకవర్గ సభ్యులు స్థానిక యువకులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.కిన్నెరసాని గురుకుల పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం లేకపోవడం వలన పాఠశాల స్థలం అన్యక్రాంతం అవ్వకముందే నిర్మాణం చేపట్టాలి. తరగతి గదులు శిథిల చేరి వర్షం కురిసినప్పుడు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం



నూతన భవన నిర్మాణాలు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఏ ప్రాంతంలోనైనా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పడితే స్థానికంగా ఉద్యోగాలు వస్తాయని ఆశాభావంతో ప్రజలు ఉంటారు కానీ కిన్నెరసాని గ్రామంలో 60 శాతం యువకులు డిగ్రీ పూర్తి చేసి ఉన్నారు. కొంతమందికైనా కంప్యూటర్ ఆపరేటరు డైలీ వర్కర్ మల్టీపర్పస్ వర్కర్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇప్పించగలరని కోరారు. తినేసాని గ్రామపంచాయతీ పూర్తిగా గిరిజనతో ఉన్నది కావున ఈ అవకాశాన్ని ఇవ్వగలరని కోరునట్లు వినితిపత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వజ్జ రామకృష్ణ,వజ్జా ఇంద్రజ ఉప సర్పంచ్,వాసం చైతన్య కుమార్, వజ్జా సాములు, బొర్రా కుమార్, వజ్జ విక్రమ్, తాటి, సురేష్, వజ్జ. విజయ్

